# ఇన్లాండ్ లెటర్ కథలు

## అమ్మ మనసు

తనలో తాను నవ్వుకుంటున్న కూతుర్ని చూసి సావిత్రమ్మ చొట్టపడిన బుగ్గను చిదిమి ముద్దుపెట్టుకుంది.

మా చిట్టి బంగారుతల్లి, ఆడుకో అమ్మా, నేను స్నానం చేసి వస్తానివుడే అని బాత్రూంలోకి వెళ్లిపోయింది.

తల రుద్దుకుని నీళ్లు పైనుంచి లోటాతో పోసుకుంటూ ఉండగా నీళ్లపై తప తప చిన్నగా కొట్టినట్లుగా శబ్దం వినిపించింది. చెవులు రిక్కరించి వింది. పాప కేరింతలు వినవచ్చాయి.

ఆడుకుంటున్నదిలే అనుకుంటూ ఒంటికి సబ్బు పెట్టికొని నీళ్లు కుమ్మరించుకుంటున్నది. ఇంతలో పాప ఊపిరాడక వెక్కినట్లుగా వినిపించినట్లై తలుపు తీసి చూసింది.

ఇంట్లోనుంచి ఎప్పుడొచ్చిందో పాప బయటవున్న నీళ్ల తొట్టిలోనికి వంగి కనిపించింది. పాప తల నీళ్లలో వుంది. కాళ్లు బయటకు వేళ్లాడుతున్నాయి. పదడుగుల దూరంలో ఉంది.

ఒక్క ఉదుటున వెళ్లిందక్కడికి సావిత్రమ్మ. నీళ్లలో నుంచి తలను బయటకు తీయలేక నీళ్లు మ్రింగుతూ గుటకలు వేయసాగింది పాప. వెంటనే నీళ్లలోనుంచి పాపను చేతుల్లోకి తీసుకుని పాప గుండెమీద మెల్లగా చేత్తో రాసింది. బిక్కపోయి చూడసాగింది పాప. అమ్మను గుర్తుపట్టిన తరువాత మెల్లగా పాప పెదాలపై చిరునవ్వు ప్రత్యక్షమయ్యింది.

పాప మనసు చూసిన తరువాత సావిత్రమ్మ మనసు కుదుటపడింది. చుట్టూ చూసింది. అక్కడికి చేతి వాటం దూరంలోనే ఉన్న వనజాక్షిని చూసి పాప నీళ్లలో పడిపోయి కొట్టుకుంటుంటే పక్కకు తీద్దామని అనిపించలేదా అని కోపం వెళ్లగక్కింది సావిత్రమ్మ.



అందుకామె సావిత్రమ్మను చూస్తూ పకపక నవ్వుతుంటే ఆశ్చర్యపోయి తనను తాను చూసుకుంది. ఒంటి మీద మాలుపోగైనా లేకపోవడం గమనించింది.

ఓ ప్రక్క చిన్నపిల్ల ప్రాణాపాయంతో ఉంటే చూసి తీయకపోగా, తీసిన తనను చూసి నవ్వుకుంటున్నామెను చూస్తే అర్థమయ్యింది భగవంతుడు ఆమెకు పిల్లలను ఎందుకు ఇవ్వలేదో నని!

"తల్లి మనసేమిటో గొడ్రాలికేమి తెలుస్తుంది" మనసులో అనుకుంది సావిత్రమ్మ.

ఆర్కే.రేవతి
గోదావరిఖని

## ప్రాణం ఉన్న బొమ్మ

దాదావు వాలుగువెలలుగా రమ్య విపరీతమైన జాయింట్ పెయిన్స్ వల్ల బాధపడ్తుంది. అయినా రొటీన్ తప్పదు. ఆ రోజు నిద్రలేచేసరికి భర్త టీ తాగి, పిల్లలకు బోర్నవీటా యిచ్చి కుక్కర్ స్టౌమీద పెట్టాడు. రమ్య బ్రష్ చేసుకుని వచ్చేసరికి కొడుకు కిరణ్ స్కూలుకెళ్తూ కనిపించాడు. ఇంకో పదినిమిషాల్లో భర్త సురేష్ కూడా వెళ్తాడు. రమ్య గబగబ అతనికి క్యారేజీకి కావలసిన ఏర్పాట్లు చేసి, అతను గుమ్మం దాటగానే ఒక టీ కప్పు తీసుకుని హాల్లో సోఫాలో చతికిల పడింది. అప్పటికి సింధూ తన బొమ్మల పెట్టె తెరచి హాలంతా పరచింది. రెండో క్లాసు చదువుతున్న సింధూకి స్కూలు మద్యాహ్నం మంచి. అందుకే తొందరలేదు. రోజూ ఉదయం గంటసేపు బొమ్మలతో ఆడుకుంటుంది.



ఆరోజు బ్యాండ్‌మేళ సెట్, పెళ్లికూతురు, పెళ్లికొడుకు, 'పెళ్లి' ఆట పెట్టింది. చూస్తున్న రమ్య అదేంటి? ఇవాళ ఈ ఆట పెట్టావు? ఆశ్చర్యంగా అడిగింది రమ్య. ఎందుకంటే రోజు పేదరాశి పెద్దమ్మ, ఒక ముసలి అవ్వ బొమ్మను పెట్టి, చుట్టూరా చిన్న చిన్న మనుషులు లెక్కపెడుతూ, వాళ్లకి పెద్దమ్మ అన్నం వడ్డిస్తున్నట్టు ఆడేది. రోజూ చిన్న చిన్న పళ్లెంలో బియ్యం, పప్పులు పోసి ఇల్లంతా ఒక కొలిక్కి తెచ్చేది.

తల్లి అడిగిన ప్రశ్నకు సింధు బుంగమూతి పెట్టి "మరే అన్నయ్య నిన్న పెద్దమ్మ బొమ్మను పడేశాడు. అది కాస్త రెండుముక్కలైంది." అది ప్రాణం లేని బొమ్మ కదా పారేశాను. మరి 'ప్రాణం ఉన్న బొమ్మ ఎవరో చెప్పు' అని రమ్య కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగింది సింధూ. రమ్య ఒక్కక్షణం పాటు ఆలోచనలో పడింది. వెంటనే సింధు, "ప్రాణం ఉన్న బొమ్మ అమ్మ" అంది. ఎందుకంటే వంట్లో ఎలా ఉన్నా, అందరికి అన్ని పనులు చేసి పెడ్తుంది. ఏది కావాలన్నా విసుక్కోకుండా యిస్తుంది. అంటూ కళ్లు పెద్దవిచేసి, చేతులు తిప్పుకుంటూ చెబుతున్న కూతుర్ని చూసి, ఉదయం మంచి తాను పడ్డ అలసటను మరచిపోయింది రమ్య.

ఎస్.లలిత
గోగోల్, మడ్‌గావ్,(గోవా)